
కామదహనం కార్యక్రమంలో గాజుల అంజయ్య


మాణిక్‌రావుకు రంగులు పూస్తున్న ఎంపీ రంజిత్‌రెడ్డి


హోలీ సంబరాల్లో మోచీ సమాజ్ చైర్మన్ కాంతిలాల్


లంగర్‌హౌస్‌లో..


వేడుకల్లో మజ్లిస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్‌నావేందర్, బీఆర్ఎస్ నాయకుడు గోపీగౌడ్ తదితరులు


శ్రీరాంనగర్ కాలనీలో..

కలర్ ఫుల్..

అంబరాన్నంటిన హోలీ సంబురాలు

అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల పరిధిలోని అన్ని ప్రాంతాల్లో సోమవారం హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం రాత్రి కామదహనం వేడుకలతో హోలీ పండుగ ప్రారంభమయ్యింది. హోలీ వేడుకల్లో చిన్నాపెద్ద అనే తారతమ్యం లేకుండా యువతీ యువకులు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. హోలీ పండుగ సందర్భంగా దక్షిణ మండలం పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. స్థానిక ప్రాంతాలకు చెందిన నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు.

- అబిడ్స్, చార్మినార్, మెహిదీపట్నం జోన్ల బృందం


హోలీ వేడుకలలో మార్వాడీ కుటుంబం


వేడుకల్లో రాష్ట్ర కురుమ యువజన సంఘం అధ్యక్షుడు తూంకుంట అరుణ్‌కుమార్ తదితరులు


వేడుకల్లో రాష్ట్ర ఫిషర్‌మెన్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్


యోగా గురువు బొద్దు మనోహర్ ఆధ్వర్యంలో..


వేడుకల్లో గోల్కొండ జిల్లా బీజేపీ డైరీ సెల్ కన్వీనర్ శివకుమార్ యాదవ్


భారతీయ యోగ్ సంస్థాన్ ఇందిరాపార్కు ఆధ్వర్యంలో..


గోల్కొండ కోట చౌరస్తా వద్ద కామ దహనం


కార్వాన్‌లో బీజేపీ నాయకుడు అమర్‌సింగ్


పటేల్‌నగర్‌లో..


మీరాలంమండీలో..


దబీర్‌పురాలో..


ఆరోగ్య ఆసుపత్రి ఆవరణలో..


గోల్కొండలో.. బీజేపీ నాయకులు శ్రీకాంత్‌చారి


రాంలీలా మైదానంలో కామదహన పూజలు


వేడుకల్లో మాజీ కార్పొరేటర్ ఉదయ్‌కుమార్

‘అందరి సహకారంతో విజయం సాధిస్తా’


గడ్డం శ్రీనివాస్ యాదవ్

అబిడ్స్: రాబోయే పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఇంటింటా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించి కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలిపి వారి సహకారంతో విజయం సాధిస్తానని ఆ పార్టీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నియమితులైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తనకు టికెట్‌ను కేటాయించిన పార్టీ అధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు దాటినా ఎన్నికల్లో చేసిన హామీలను అమలు చేయలేకపోతుందని ఆరోపించారు. దీంతో ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దేందుకు మాజీ సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను చేపట్టారన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్, బీజేపీలు తమ పార్టీపై కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రజల మద్దతుతో ఘన విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

రంజాన్ ముస్లింలకు పవిత్ర మాసం


ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే కౌసర్

గోల్కొండ: ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని ఎమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ అన్నారు. సోమవారం నానల్‌నగర్ డివిజన్ హకీంపేట్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజ్లిస్ సీనియర్ నాయకుడు అబ్బాస్‌హుస్సేన్ ఎమ్మెల్యేకు ఖర్జూరం తినిపించి ఉపవాస దీక్షను విరమింపజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో నిరుపేదలకు దానధర్మాలు చేయడం గొప్ప ధర్మం అని అన్నారు. రంజాన్ మాసంలో తాను మసీదులు, తరావీ ప్రార్థనలు జరిగే కమ్యూనిటీ హాల్స్ వద్ద ప్రతి నిత్యం పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నామన్నారు. మసీదులకు జలమండలి ద్వారా తాగునీటిని అందిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మహ్మద్ నసీరుద్దీన్, నాయకులు హారూన్‌ఫరాన్ తదితరులున్నారు.

పండుగలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి


అదనపు డీసీపీ అష్ఫాక్‌ను సన్మానిస్తున్న పాషాభాయ్

గోల్కొండ: పండుగలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని సౌత్ వెస్ట్ జోన్ అదనపు డీసీపీ అష్ఫాక్ అన్నారు. సోమవారం గోల్కొండ పోలీస్ స్టేషన్‌లో మైత్రి కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హిందూ, ముస్లింల పండుగల సందర్భంగా హైదరాబాద్ నగరం పండుగ శోభ సంతరించుకుంటుందన్నారు. పోలీసులు ప్రవేశపెట్టిన ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందన్నారు. జీఎన్‌కే గ్రూప్ కంపెనీ అధినేత గులామ్ మోహియుద్దీన్‌ఖాన్ పాషాభాయ్ అదనపు డీసీపీకి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, గోల్కొండ ఇన్‌స్పెక్టర్ సైదులు, పీస్ కమిటీ సభ్యులు ఆబేద్, ఇలియాస్ అక్బర్, పరమానందం, పూస వేణుగోపాల్ రావు, మహ్మద్ ఖైరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం


కొత్తూరి కంసమ్మ

అబిడ్స్: ఇంటి నుంచి వెళ్లిన ఓ వృద్ధురాలు అదృశ్యమైన ఘటన మంగళ్‌హాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వాల్మీకి మందిర్ ప్రాంతంలో చోటు చేసుకుంది. కొత్తూరి కంసమ్మ (60) మెదక్ నుంచి కొన్ని రోజుల క్రితం మంగళ్‌హాట్‌లోని తన బంధువుల ఇంటికి వచ్చి ఉంటుంది. ఈనెల 21న ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. ఆమె బంధువు వై.దుర్గేష్ ఆమె ఆచూకీ లభించకపోవడంతో మంగళ్‌హాట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్ఐ.అస్లాం కేసు నమోదు చేసుకుని ఆమె ఆచూకీ కోసం గాలిస్తున్నారు. ఈ కేసును మంగళ్‌హాట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో..


రాజేశ్వరి

గౌలిపురా: యువతి అదృశ్యమైన ఘటన మొఘల్‌పురా పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై అశోక్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మహబూబ్‌నగర్ తిరుమలమ్‌పల్లీకు చెందిన శ్రీనివాస్, మాధవి దంపతులకు ఒక కుమారుడు, ఒక కూతురు రాజేశ్వరి (17)లు సంతానం. ఈ నెల 21న మాధవి తన కూతురు రాజేశ్వరి, సోదరి బుచ్చమ్మతో కలిసి నగరంలోని మసీదుల వద్ద భిక్షాటన చేసేందుకు చార్మినార్ ప్రాంతానికి చేరుకున్నారు. 22న రాజేశ్వరి మూత్రశాలకని బయటికి వెళ్లి కనిపించకుండా పోయింది. తల్లి స్థానిక ప్రాంతాల్లో వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నాటక రంగాన్ని కాపాడుకుందాం


నాటకంలోని సన్నివేశం

గన్‌ఫౌండ్రీ: ప్రస్తుత సమాజంలో అంతరించిపోతున్న నాటక రంగాన్ని కాపాడుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారులు డాక్టర్ కేవీ రమణాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రసరంజని 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మూడు రోజుల పాటు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న నాటకోత్సవాలను సోమవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అభ్యుదయ నట సమైక్య సమర్పణలు తులసి బాలకృష్ణ దర్శకత్వం వహించిన నివురు నాటకాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ దీపికా రెడ్డి, ఆంధ్ర నాటక కళాపరిషత్ అధ్యక్షుడు బి.కృష్ణయ్య, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, రంగస్థల నటుడు దుగ్గిరాల సోమేశ్వర్‌రావు, సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, రసరంజని పాల్గొన్నారు.

టోపీలు, అత్తరుకు భలే గిరాకీ


టోలిచౌకీ వద్ద అమ్మకానికి టోపీలు, అత్తర్

గోల్కొండ: టోపీలు, అత్తరుకు మంచి డిమాండ్ ఏర్పడింది. రంజాన్ మాసం కావడంతో మెహిదీపట్నం, టోలిచౌకీ చౌరస్తా, తదితర ప్రాంతాల్లో టోపీలతో పాటు అత్తరు అమ్మే స్టాల్స్ ప్రత్యేకంగా ఏర్పడ్డాయి. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ ఐదు పూటల నమాజ్ ఆచరిస్తారు. అంతేకాకుండా రంజాన్ మాసంలోనే అత్తరు వాడకం ఎక్కువగా ఉంటుంది. దీనికి గాను ఉత్తరప్రదేశ్, బిహార్ తదితర ప్రాంతాల నుంచి వ్యాపారులు రకరకాల టోపీలు, వివిధ సైజుల బాటిల్స్‌లలో అత్తరును అమ్మకానికి పెట్టారు. రంగు రంగుల పోటీలతో పాటు వివిధ సైజులలో తెల్లటి టోపీలు బాగా అమ్ముడు అవుతున్నాయి. అదే విధంగా వాసన, సైజును బట్టి అత్తరు బాటిల్స్ రూ.100 నుంచి 800 లకు ఒకటి అమ్ముతున్నాయి.

పాతబస్తీలో సందడే.. సందడి

చార్మినార్: చార్మినార్ పరిసరాలు సోమవారం సందర్శకులతో కిటకిటలాడాయి. ఓవైపు రంజాన్ మార్కెట్ కొనసాగుతుండగా..మరో వైపు సెలవు రోజు కావడంతో ఉదయం నుంచి చార్మినార్ కట్టడంతో పాటు మక్కా మసీదు, చౌమహల్లా ప్యాలెస్, సాలార్‌జంగ్ మ్యూజియం, జూపార్కు తదితర పర్యాటక ప్రాంతాలన్నీ సందర్శకులతో కళకళలాడాయి. చార్మినార్ కట్టడం వద్ద రోజంతా పర్యాటకుల సందడి కనిపించింది. ముస్లింలు రంజాన్ షాపింగ్ చేయగా.. కొంతమంది భక్తులు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్యాటకుల సంఖ్య పెరగడంతో చిరు వ్యాపారాలు కూడా జోరుగా కొనసాగాయి.


చార్మినార్‌లో వినియోగదారులతో కిక్కిరిసిన రంజాన్ మార్కెట్

పాతబస్తీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు


సీఎంకు వినతి పత్రం అందజేస్తున్న మహ్మద్ ముజీబ్ ఉల్లా షరీఫ్

చార్మినార్: కాంగ్రెస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి మహ్మద్ ముజీబ్ ఉల్లా షరీఫ్ సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాతబస్తీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని, స్థానిక సంస్థల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

అవార్డుల ప్రదానం


అవార్డు అందుకుంటున్న డాక్టర్ శ్రీదేవి వర్రే

చార్మినార్: వరల్డ్ నేషనల్ చాప్టర్ ఇండియా ఆధ్వర్యంలో ప్రభుత్వ సిటీ కాలేజీకి చెందిన జంతు శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి వర్రే మహిళా సాధికారత అవార్డును అందుకున్నారు. ఇటీవల కాలేజీలో మూడు రోజుల పాటు జరిగిన అంతర్జాతీయ మహిళా సదస్సులో ప్రొఫెసర్ విజయ ఖాదర్, డాక్టర్ అనురాధ, లక్ష్మి, డాక్టర్ రుక్మిణీ, డాక్టర్ సుజాత తదితరులకు ఈ అవార్డులను అందజేశారు. ఇందులో ప్రభుత్వ సిటీ కాలేజీకి చెందిన డాక్టర్ శ్రీదేవీ కూడా ఉన్నారు. వరల్డ్ నేషనల్ చాప్టర్ ఇండియా అధ్యక్షురాలు ప్రొఫెసర్ ఖైసర్ జమీల్, సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాల భాస్కర్ ఈ అవార్డులను అందజేశారు.

యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి


యువజన సంఘం సభ్యులతో మహ్మద్ నజీబ్

గోల్కొండ: యువకులు ఉద్యోగాలు చేస్తున్న, వ్యాపారం చేస్తున్నా సమాజ సేవా కార్యక్రమాలు మాత్రం తప్పకుండా చేస్తుండాలని తెలంగాణ ఫ్యామిలీ కౌన్సెలింగ్ ఆర్గనైజేషన్ మహ్మద్ నజీబ్ అన్నారు. సోమవారం ఆయన టోలిచౌకీలో పలు యువజన సంఘాల వారితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువజన సంఘాలు స్థాపించడానికి కొంత కాలం నుంచి యువకులు ఉత్సాహం చూపుతున్నారన్నారు. తమ ఆదాయంలో నుంచి వారు కొంత మొత్తాన్ని సమాజ సేవా కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఖాలేద్ అలీఖాన్, అయూబ్, మహ్మద్ తదితరులున్నారు.

శాస్త్రీయ కళలు మన సంపద


సినీనటి విష్ణుప్రియ దంపతులకు పురస్కారాన్ని అందజేస్తున్న మామిడి హరికృష్ణ తదితరులు

గన్‌ఫౌండ్రీ: శాస్త్రీయ సంగీత కళలు మన దేశ సంపద అని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కె.దామోదర్‌గుప్తా అన్నారు. సోమవారం రవీంద్రభారతిలో భారత ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శివరాత్రి స్వర్ణ నంది పురస్కారాలను ప్రదానం చేశారు. ఆయన మాట్లాడుతూ..శాస్త్రీయ నృత్య కళలను కాపాడుకోవడం, ముందు తరానికి అందించడంలో కళా సంస్థల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. అనంతరం పలువురు నాట్య గురువులను ఘనంగా సత్కరించారు. సినీ నటులు జ్యోతిరెడ్డి, విష్ణుప్రియ సిద్ధార్థ్, భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, సంస్థ వ్యవస్థాపకులు లలితరావు, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్ల సేవలు ఎనలేనివి


లక్ష్మీకాంత్ శర్మను సన్మానిస్తున్న కవులు, కళాకారులు

గన్‌ఫౌండ్రీ: పౌరాణిక రంగస్థలానికి పిల్లుట్ల లక్ష్మీకాంత్‌శర్మ చేసిన సేవలు ఎనలేనివని పలువురు ప్రముఖులు కొనియాడారు. సోమవారం భగవాన్ శరణం కల్చరల్ అసోసియేషన్, పుష్కర కళా వేదిక ఆధ్వర్యంలో రంగస్థల నటుడు పిల్లుట్ల లక్ష్మీకాంత్‌శర్మ షష్టిపూర్తి మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత నేవీ ఆఫీసర్ పీవీఎం రావ్, కవులు సన్నిధి సూర్యనారాయణ మూర్తి, నారాయణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయానికి కృషి


దానంను సత్కరిస్తున్న వెంకటేశ్వర్‌రావు, కే.ఎస్.ఆనంద్‌రావు

చార్మినార్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి దానం నాగేందర్ తప్పనిసరిగా విజయం సాధిస్తారని టీపీసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యవర్గ సభ్యులు కె.ఎస్.ఆనంద్‌రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం.లక్ష్మణ్ ఆధ్వర్యంలోని మున్నూరు కాపు ప్రతినిధుల బృందం దానం నాగేందర్‌ను కలిసి సన్మానించినట్లు ఆయన తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో ఆయన విజయం కోసం కష్టపడి పని చేస్తామన్నారు.